




అనంతగిరి రోడ్డు ఎస్ఏపీ కళాశాల రోడ్డులో పొగమంచు

ఊటీని మరిపించేలా..

వికారాబాద్‌ను కమ్ముకున్న పొగమంచు

తెలంగాణ ఊటీగా పిలుచుకునే అనంతగిరి, వికారాబాద్ ప్రాంతం పేరుకు తగినట్లుగానే దట్టమైన పొగమంచుతో ఊటీని మరిపించేలా కనువిందు చేసింది. మంగళవారం తెల్లవారుజామున ఎక్కడ చూసినా మంచుతో నిండిన అందమైన దృశ్యాలు ఆవిష్కృతమయ్యాయి. వాహనాలు మంచును చీల్చుకుంటూ వస్తున్నట్లుగా కన్పించాయి. రైల్వే బ్రిడ్జిపై పొగమంచు నిండిపోవడంతో అక్కడి నుంచి చూస్తే కన్పించే రైల్వే స్టేషన్ పూర్తిగా కన్పించకుండా పోయింది.

-వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి):



ఎస్‌ఏపీ రోడ్డులో.. ↑ ↓ అలంపల్లి రోడ్డులో..





డీఎంహెచ్‌వో నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ కిరణ్‌కుమార్

కులకచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారికి అవార్డు

కులకచర్ల, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్ కుమార్‌గౌడ్‌ను జిల్లాస్థాయి అవార్డు వరించింది. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వైద్యారోగ్య శాఖ, దిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తాండూర్‌లో జరిగిన ఎయిడ్స్ నివారణ కార్యక్రమంలో ఎయిడ్స్ నిర్ధారణ, నివారణ అవగాహనలో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో అవార్డు లభించింది. ఈ అవార్డును వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్ జిల్లా వైద్యాధికారిణి స్వర్ణకుమారి చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీంద్రయాదవ్, ఎయిడ్స్ నివారణ అధికారి సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి తుది విడత

నోటిఫికేషన్ జారీ చేయనున్న అధికారులు
ఆ వెంటనే నామినేషన్ల స్వీకరణ



నోటిఫికేషన్	3వ తేదీ
నామినేషన్లు	3 - 5 తేదీ వరకు
పరిశీలన	6వ తేదీ
ఉపసంహరణ	9వ తేదీ వరకు
తుది జాబితా	9వ తేదీ
పోలింగ్	17వ తేదీ

రెవెన్యూ డివిజన్ : వికారాబాద్
నియోజకవర్గం : పరిగి
మండలాలు : పరిగి, పూడూరు, కులకచర్ల, చౌడాపూర్, దోమ
పంచాయతీలు : 157
వార్డులు : 1,340
పోలింగ్ కేంద్రాలు : 1,340
ఓటర్లు : 1,82,460

వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో తుది విడత పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు బుధవారం ఉదయం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఎన్నికల ప్రక్రియ 3 నుంచి 17వ తేదీ వరకు కొనసాగనుంది. పరిగి నియోజకవర్గం పరిధిలోకి వచ్చే అయిదు మండలాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఆ తర్వాత క్లస్టర్ పంచాయతీ కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. బుధవారం నుంచి శుక్రవారం వరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగనుంది. అదే రోజు అర్హత కలిగిన నామినేషన్ల వివరాలను ప్రకటిస్తారు. నామినేషన్లపై వచ్చిన అభ్యంతరాలను డిసెంబరు 7వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించి..

మిగతా 10వ పేజీలో...



నియామక పత్రం అందుకుంటున్న డీసీసీ చీఫ్ ధారాసింగ్

డీసీసీ అధ్యక్షుడి హోదాలో గాంధీభవన్‌కు..

» పార్టీ బలోపేతానికి కృషి : ధారాసింగ్

తాండూరు , డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశానికి డీసీసీ అధ్యక్షుడి హోదాలో ధారాసింగ్ మొదటిసారి హాజరయ్యారు. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షీనటరాజన్ పాల్గొన్న ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు, నూతన జిల్లా అధ్యక్షులు పాల్గొనగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేసినట్లు ధారాసింగ్ తెలిపారు. ఓటు చోరీపై ప్రతీ గ్రామం నుంచి వంద మంది సంతకాలు సేకరించి ఎన్నికల కమిషనర్‌కు పంపించాలని పార్టీ ఆదేశించిందన్నారు. అలాగే డీసీసీ అధ్యక్షుల పని తీరు పరిశీలించి పని తీరు బాగా లేకుంటే కొత్త వారిని నియమిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు. కాగా, ఈ సందర్భంగా మీనాక్షీ నటరాజన్, మహేశ్ గౌడ్ చేతుల మీదుగా ధారాసింగ్ నియామక పత్రం అందుకున్నారు.

సీఎం ఇలాఖాలో ఏకగ్రీవాల పర్వం

'కొడంగల్'లో ఇప్పటికే 15 పంచాయతీలు ఏకగ్రీవం

9

మాకు మీరు.. మీకు మేము!



పదవులకోసం ఒక్కటవుతున్న ప్రత్యర్థులు

గెలుపే లక్ష్యంగా కొత్త పొత్తులు, ఎత్తులు!

తమను గెలిపిస్తే ప్రాదేశిక ఎన్నికల్లో మద్దతిస్తాం

ఒకరికొకరు మద్దతిచ్చుకునేలా రహస్య ఒప్పందాలు

రిజర్వేషన్లు కలిసి రాని గ్రామాల్లో కొత్త పోకడ



సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో అభ్యర్థులు కొత్త పొత్తులు, ఎత్తులకు తెరతీశారు. ఎలాగైనే విజయం సాధించాలనే లక్ష్యంతో రాజకీయ విభేదాలను పక్కకు పెట్టి ప్రత్యర్థుల మద్దతు కోరుతుండటం గమనార్హం. ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇస్తే.. ప్రాదేశిక ఎన్నికల్లో మీకు మద్దతు ఇస్తామంటూ రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇందుకు కొన్ని గ్రామాల్లో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నట్లు తెలుస్తోంది.

ఎలాగైనా విజయం సాధించేలా..

వికారాబాద్ మండలంలోని ఓ గ్రామంలో అధికార కాంగ్రెస్ నుంచి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇద్దరూ ప్రజల్లో మంచి పలుకుబడి ఉన్న వారే. అక్కడ పార్టీకి సైతం బాగా పట్టుంది. ఎలాగైనా సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు ఒకరు బీఆర్ఎస్ మద్దతు, మరొకరు బీజేపీ మద్దతు పొందే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ గ్రామంలో రెండు ప్రతిపక్ష పార్టీల్లోనూ రిజర్వేషన్ అనుకూలించని నాయకులను తమ వైపు తిప్పుకునేందుకు ఆ ఇద్దరూ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

వికారాబాద్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కలిసి వచ్చిన ఆశావహులు బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. అయితే రిజర్వేషన్లు కలిసి రాక ఎన్నికలకు దూరంగా ఉంటున్న ముఖ్యనేతల సహకారం తీసుకునేందుకు గెలుపొందే విధంగా అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. రిజర్వేషన్లు కలిసి వచ్చి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వచ్చిందని, లేకపోతే మీరే ఎన్నికల్లో పోటీ చేసే వారంటూ వారి మెప్పును పొందే ప్రయత్నం చేస్తున్నారు. మనలో మనం విబేధాలు పెంచుకుంటే రెంటికీ చెడ్డ రేవడి'లా ఇద్దరికీ నష్టమేనని.. ఇద్దరం కలిసి ఓ ఒప్పందానికి వస్తే మనిద్దరికీ కలిసి వస్తుందని నచ్చజెపుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో తనకు మద్దతిస్తే, ఎంపీటీసీ ఎన్నికల్లో నీకు మద్దతిచ్చి గెలిపించుకుంటానంటూ ప్రతిపాదనలు ముందుకు తీసుకువస్తున్నారు. మా పార్టీ మద్దతిస్తున్న అభ్యర్థిని గెలిపించాలని బడా నాయకుల నుంచి కూడా తీవ్ర ఒత్తిడి ఉందని, అయితే 'మీరు చెప్పినట్లే నేను పంచాయతీ ఎన్నికల్లో మీకు మద్దతిస్తా.. నువ్వు చెప్పినట్లుగానే ఎంపీటీసీ రిజర్వేషన్ నాకు కలిసి వస్తే మీ ఓట్లన్నీ నాకే పడాలి.. మాట తప్పొద్దు.. ఈ విషయం ఎక్కడా లీక్ చేయకూడదంటూ' మరో నాయకుడి ప్రతిపాదన. పంచాయతీ ఎన్నికల వేళ చాలా చోట్ల ఇలాంటి

మిగతా 10వ పేజీలో...



సిద్దులూరులో నామినేషన్లను పరిశీలిస్తున్న యాస్మిన్ బాషా

ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలి

» సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాషా

వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన నియమ, నిబంధనలు కచ్చితంగా అనుసరిస్తూ విధులు నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాషా సూచించారు. మంగళవారం వికారాబాద్, నవాబుపేట మండలాల్లో పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆమె పరిశీలించారు. వికారాబాద్ మండలం సిద్దులూరు, నవాబుపేట మండలం నవాబుపేట, ఏక్మామిడి పంచాయతీ కార్యాలయాల్లో జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ పనితీరును పరిశీలించి, అవసరమైన వారికి వెంటనే సహాయం అందించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిగా అమలు చేయాలన్నారు. నిర్దిష్ట గడువులో నామినేషన్‌లను స్వీకరించేందుకు టోకెన్ పద్ధతిని పాటించాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల వ్యయాలకు కొత్త బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే లావాదేవీలు జరుపాల్సి ఉంటుందని తెలిపారు. తర్వాత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి వచ్చిన అన్ని కాల్స్‌ను రిజిస్టర్‌లో తప్పని సరిగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీపీవో జయసుధ, ఆర్డీవో వాసుచంద్ర, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ పూజ, ఎంపీడీవోలు నవీన్ కుమార్, అనురాధ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

» వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా

వికారాబాద్/నవాబుపేట/మోమిన్‌పేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు అన్ని శాఖల వారితో కలిసి సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు. మంగళవారం మోమిన్‌పేట, నవాబుపేట పోలీస్ స్టేషన్లను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను, వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. అనంతరం మోమిన్‌పేటలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలోని డీఆర్‌సీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి ఆ పీఎస్ పరిధిలోని ఎక్‌మామిడి నామినేషన్ కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. తమకు కేటాయించిన పోలింగ్ లొకేషన్ల భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర, అక్కడ ఉన్న సున్నితమైన అంశాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, టీమ్ వర్క్‌తో పనిచేయాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరుగకుండా విధి నిర్వహణతో బాధ్యతగా ఉండాలని సిబ్బంది ఆదేశించారు.



ఎక్‌మామిడి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ స్నేహ మెహ్రా

హోరెత్తిన నామినేషన్లు!

ముగిసిన రెండో విడత ప్రక్రియ

అర్ధరాత్రి వరకు తేలని నామినేషన్ల లెక్క

ఎనిమిది పంచాయతీలు ఏకగ్రీవం

వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రెండో విడత పంచాయతీ ఎన్నికలకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల పర్వంలో మొదటి రెండు రోజులు మందకొడిగా నామినేషన్లు వస్తే, చివరి రోజు మంగళవారం భారీ సంఖ్యలో దాఖలయ్యాయి. రాత్రి 11.30 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. జిల్లాలో రెండో విడతలో వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట్, నవాబ్‌పేట్, బంట్వారం, మర్పల్లి, కోట్‌పల్లి మండలాల పరిధిలో సోమవారం వరకు 175 సర్పంచ్ పదవులకు 574 నామినేషన్లు, 1,520 వార్డు పదవులకు 1,260 నామినేషన్లు వచ్చాయి. నామినేషన్లు దాఖలు చేసేందుకు మంగళవారం సాయంత్రం క్లస్టర్ కేంద్రాలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులు తరలిరావడంతో రాత్రి వరకు స్వీకరించాల్సి వచ్చింది. నామినేషన్లు దాఖలు చేసేందుకు

మిగతా 10వ పేజీలో...



బంట్వారంలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న మల్లేశం, పక్కన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

పిల్లల భద్రతకే మొదటి ప్రాధాన్యం

» బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీతాదయాకర్



సమావేశంలో మాట్లాడుతున్న సీతాదయాకర్

మేడ్చల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పిల్లల భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలలో వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని బాలల హక్కుల కమిషన్ చైర్మన్ సీతాదయాకర్ సూచించారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద చిల్డ్రన్ ఇన్ ద స్కూల్' అనే కార్యక్రమానికి కమిషన్ సభ్యులు చందన, సరిత, డీఈవో విజయకుమారితో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల చిన్నారిపై ఆయమ్మ చేయి చేసుకున్నటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రైవేట్ స్కూల్స్‌లో ఉపాధ్యాయులకు అవగాహన, కౌన్సెలింగ్, సేఫ్టీ మెజర్స్, పిల్లలకు కౌన్సిలర్స్, సీసీ కెమెరాలు, పోక్సో చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించేలా పైలెట్ ప్రాజెక్టుగా మేడ్చల్ జిల్లాను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. విద్య వ్యాపారం కాదని, బాలలను

మిగతా 10వ పేజీలో...



రూ.3.25కోట్లతో మేడ్చల్ పెద్దచెరువు పనులకు శ్రీకారం


డీఈ విజయలక్ష్మికి వర్క్ ఆర్డర్ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మురుగు నీటితో కలుషితమైన మేడ్చల్ పెద్ద చెరువును సురక్షితం చేసేందుకు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ తరఫున రూ.3.25కోట్లు మంజూరు చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డిలు ప్రభుత్వ ఉత్తర్వుల కాపీని మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, డీఈ విజయలక్ష్మిలకు అందజేశారు. కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పెద్ద చెరువులో మురుగు కాలువలు కలవటంతో నీరు కలుషితమైందన్నారు. చెరువులో కలుస్తున్న మురుగు కాలువల దారి మళ్లింపుపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా ప్రస్తుతం రూ.3.25కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో చెరువులో కలుస్తున్న మురుగు కాలువలకు కొత్త డ్రైనేజి పైప్‌లైన్ నిర్మించి మురుగు నీరు దూర ప్రాంతాలకు తరలిస్తారన్నారు. ఈ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు కృషిచేయాలన్నారు. చేపట్టే పనుల్లో భాగంగా ప్రస్తుతం డ్రైనేజీ పైప్‌లైన్లను తెప్పిస్తున్నామని వారు తెలిపారు. చెరువు పరిసర ప్రాంతాల్లో కొత్త కాలనీలు తమ మురుగు నీటిని చెరువులోకి మళ్లించకుండా పటిష్ఠమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పెద్ద చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, డి.లింగం, దేవరాజ్, కౌడె మహేష్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీలో తుక్కుగూడ విలీనం సరికాదు

● తుక్కుగూడ పొలిటికల్ జేఏసీ నాయకుడు లక్ష్మణ్


తుక్కుగూడలో సమావేశమైన పొలిటికల్ జేఏసీ నాయకులు

మహేశ్వరం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): తుక్కుగూడ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రభుత్వం తాను తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తుక్కుగూడ రాజకీయ పార్టీల జేఏసీ నాయకులు నర్సింహారెడ్డి, రచ్చ లక్ష్మణ్, వెంకట్‌రెడ్డిలు మండపడ్డారు. తుక్కుగూడను పురపాలికను జీహెచ్ఎంసీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం రాజకీయ జేఏసీ నాయకుల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తుక్కుగూడ మున్సిపాలిటీని చార్మినార్ జోన్‌లో కలిపితే అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. అదే విధంగా శాంతి భద్రతలు కూడా దెబ్బతింటాయన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌ను సైతం కలిసి వినతి పత్రం అందజేశామన్నారు. రాష్ట్రంలోని కొన్ని కార్పొరేషన్లు, మునిసిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసిందని, తుక్కుగూడ సైతం రింగు రోడ్డు పరిధిలో ఉందన్న కారణంతో జీహెచ్ఎంసీలో కలుపుతూ నిర్ణయం తీసుకుందన్నారు. ఐతే ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయాన్ని విరమించుకోకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.


కాంగ్రెస్ బెదిరింపులకు భయపడం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, పాల్గొన్న పార్టీ నాయకులు

తాండూరు రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి బెదిరింపులకు పాల్పడుతూ ఆయన అనుచరులు దౌర్జన్యాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అనుచరులు గుండాల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. పార్టీలకతీతంగా ఎన్నికలు జరుగుతుంటే వారికి బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పి అరాచకం చేసి తమ అభ్యర్థులుగా ప్రకటించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వకుంటే సంగతి చూస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. లక్ష్మీనారాయణపూర్, మంతన్‌గౌడ్ సర్పంచ్‌లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని తెలిపారు. బలం నిరూపించుకోవాలంటే తాండూరు అభివృద్ధిపై చర్చకు రావాలన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి గ్రామాల పేర్లు కూడా తెలియదన్నారు. 42శాతం బీసీలకు పోటీకి అవకాశం కల్పిస్తానని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మీడియాపై సైతం ఆ పార్టీ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నారని వాపోయారు. కొత్లాపూర్‌నకు చెందిన రాములును కాంగ్రెస్ నాయకులు బెదిరించారన్నారు. బీఆర్ఎస్ నాయకుల జోలికొస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నర్సిములు, నరేందర్‌గౌడ్, తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సిరెడ్డి ఉన్నారు.







ఆలయ అభివృద్ధికి సహకరిస్తా


అభయాంజనేయాలయంలో పూజలు నిర్వహిస్తున్న మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంతారం గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయాన్ని పునర్నిర్మించడం సంతోషకరం అని ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని ఆలయాలకు ఆర్థిక సహాయం అందించానని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామాల్లో సదుపాయలకు కోట్లాది రూపాయలు వెచ్చించామని అన్నారు. ప్రసుత్తం ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురుషోత్తంరావు, వడ్డె శ్రీనివాస్, గ్రామస్తులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటచారి శుక్రవార్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన మార్కెట్ కమిటీ పాలకవర్గం


స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కలిసి సత్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు


వికారాబాద్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కొలువుదీరింది. మంగళవారం పాలకవర్గం చైర్మన్, వైస్‌చైర్మన్ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ చైర్మన్‌గా శ్రీనివాస్, వైస్‌చైర్మన్‌గా మల్లేశం, సభ్యులుగా పాపిరెడ్డి, రమేష్, రాజు, అర్చన, భీమయ్య, విజేందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నాగిరెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్, నర్సింలు, సురేందర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను కలిశారు. చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఆర్టీఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, మాజీ జెడ్పీటీసీలు మహిపాల్‌రెడ్డి, ముత్తహర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విమానంలో సాంకేతిక లోపం ...

● గంటపాటు ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల పడిగాపులు

శంషాబాద్ రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ప్రయాణికులు గంటకుపైగా ఎయిర్‌పోర్టులోనే పడిగాపులు కాశారు. వివరాలిలా ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 6ఈ 240 ఇండిగో విమానం 206మంది ప్రయాణికులతో ఉదయం 10.30 గంటలకు బయలుదేరాలి, టేకాఫ్ సమయంలో బే నెం:48 వద్ద సాంకేతిక లోపం తలెత్తింది. పైలెట్ ఏటీసీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సాంకేతిక నిపుణులొచ్చి గంటకుపైగా శ్రమించి సమస్యను తీర్చారు. అధికారులతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. సమస్య సరిచేసిన అనంతరం విమానం 11.38గంటలకు ఢిల్లీకి వెళ్లింది.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మేడ్చల్ టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నియంత్రణకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్‌రావు అన్నారు. స్ఫూర్తి జూనియర్ కళాశాలలో మంగళవారం ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిట్టాడని అంతమొందించారు

● వృద్ధుడిని హత్య చేసిన పక్కింటి యువకులు ..


హత్యకు గురైన సౌదయ్య

శంషాబాద్ రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): తిట్టాడని వృద్ధుడిని దారుణంగా హత్య చేశారు ఇద్దరు యువకులు. ఈ ఘటన శంషాబాద్ మండలం ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని సిద్ధాంతి బస్తీలో ఉండే సౌదయ్య(70), భారతమ్మ దంపతులు. సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని యువకులిద్దరు సౌదయ్య తలపై బండరాయితో మోది హత్య చేసినట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కొద్ది రోజుల క్రితం తమను తిట్టాడని పక్కింటి యువకులు పగ పెంచుకుని హత్యచేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సౌదయ్యకు భార్య తప్ప ఎవరూ లేరు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. భర్త హత్యకు గురికావడంతో వృద్ధురాలు భారతమ్మ బోరున విలపించింది.

క్రైస్తవ సత్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు-2025 కార్యక్రమాల్లో భాగంగా ఎంపిక చేసిన అర్హులైన అభ్యర్థులు, సంస్థలను గౌరవించి సత్కరించాలని నిర్ణయించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కాంతమ్మ మంగళవారం తెలిపారు. అర్హులైన క్రైస్తవ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 2025 వేడుకల నాటికి కనీసం 25ఏళ్ల పాటు ఆరోగ్య, విద్య, సామాజిక సేవా రంగాల్లో సేవ చేయాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు, సంస్థలు తమ నామినేషన్లను ఈ నెల 6 వరకు అందజేయాలన్నారు.

ఇన్‌చార్జి పీఆర్వోగా బాలేశ్వరి


కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి పూల మొక్కను అందజేస్తున్న బాలేశ్వరి

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లా పౌర సంబంధాల అధికారిగా అడిషనల్ పీఆర్వో బి.బాలేశ్వరి మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. డీపీఆర్వోగా పనిచేసిన వెంకటేశం నవంబరు 30న ఉద్యోగ విరమణ చేయడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. దీంతో ఇన్‌చార్జి డీపీర్వోగా బ్యాతలు తీసుకున్న బాలేశ్వరి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

వడ్ల కొనుగోళ్లలో ఇబ్బందులు పెట్టొద్దు


సుల్తాన్‌పూర్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న లింగ్యానాయక్

పరిగి,డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): వడ్లు తెచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం సుల్తాన్‌పూర్, రంగంపల్లి, గడిసింగాపూర్‌లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. నిర్వాహకులు, రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. సెంటర్లకు వచ్చిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొంటుందన్నారు. సంచులను కూడా సెంటర్లలో అందుబాటులో ఉంచామని తెలిపారు. వడ్ల తరలింపునకు లారీలు అందుబాటులో ఉంచామని చెప్పారు. రైతుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.

కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి


ప్రభుత్వాసుపత్రి వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

ఘట్‌కేసర్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్ టేకర్, సెక్యూరిటీ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని రాష్ట్ర మెడికల్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సంఘం రాష్ట్ర నాయకుడు కల్లూరి జయచంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం కార్మికులు ఆందోళన నిర్వహించి సూపరిండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. జయచంద్ర మాట్లాడుతూ.. ఆసుపత్రుల్లో కాంట్రాక్టర్ల కాలపరిమితి ముగిసినందున కొత్త టెండర్లను పిలవాలన్నారు. నూతన టెండర్లలో కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న కోఠిలోని మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. లొట్టి ఈశ్వర్, కార్మికులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ సిబ్బంది విధుల పొడిగింపు

శంషాబాద్ రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్‌లో సీఐఎస్ఎఫ్ సిబ్బంది విధులను మరో ఏడాది పొడిగించడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు సీఐఎస్ఎఫ్ డీఐజీ ఎస్కే.మోహంకా మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఆయన డీఐజీ మాట్లాడుతూ.. దేశానికి గుండెకాయ లాంటి పార్లమెంట్ భద్రతలో సీఐఎస్ఎఫ్ పాత్ర కీలకం అన్నారు. 2023 డిసెంబరు సంఘటన తరువాత చేపట్టిన సమగ్ర భద్రతా సమీక్షలో ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సీఐఎస్ఎఫ్) పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్ భద్రత బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లోని అన్ని స్థాయిల భద్రతను సీఐఎస్ఎఫ్‌కు అప్పగించిందన్నారు. గతంలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉద్యోగ కాలం మూడేళ్లు ఉండేదని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మూడేళ్ల నుంచి నాలుగేళ్లకు పెంచిందని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి



ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని సాంఘిక సంక్షేమ శాఖ ఆర్మీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత అన్నారు. అంకుషాపూర్‌లోని తెలంగాణ సంక్షేమ ఆర్మీ డిగ్రీ కళాశాలలో మంగళవారం 'మహిళా సాధికారత సాధన' అంశంపై ఒకరోజు సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఐసీఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్షరమాల ప్రకారమే
గుర్తుల కేటాయింపు





కొత్తూర్, డిసంబరు 2(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు పదవుల అభ్యర్థులకు తెలుగు అక్షరమాల ప్రకారమే ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయిస్తారు. మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ వేసిన వారు బుధవారం మధ్యాహ్నం 3గంటల్లోపు నామినేషన్ విత్‌డ్రాకు అవకాశం ఉంది. దీంతో మూడు గంటల తర్వాత ఎన్నికల్లో పోటీలో ఉండే అభ్యర్థుల పేర్లను అధికారులు ప్రకటిస్తారు. ఈ ప్రకారం అభ్యర్థులకు తెలుగు అక్షరమాల ప్రకారం ఎన్నికల గుర్తులను కేటాయిస్తారు. అభ్యర్థులు నామినేషన్ పత్రంలో మొదట ఏ అక్షరం రాస్తారో.. దాన్ని బట్టి గుర్తులు కేటాయిస్తారు. అభ్యర్థి ఇంటిపేరు రాసినా లేక వ్యక్తి పేరు రాసినా.. మొదట అక్షరం ఏది ఉంటే దాన్ని బట్టి మెరిట్ ప్రకారం గుర్తు కేటాయిస్తారు. ఒకే అక్షరం ఇద్దరికి ఉంటే తర్వాతి అక్షరాన్ని పరిగణిస్తారు.

పంచాయతీ ఎన్నికల్లో విద్యావంతులు

పోటీలో చార్టెడ్ అకౌంటెంట్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, హోంగార్డులు



నాగిళ్ల వెంకటేష్



మంజుల

యాచారం/కేశంపేట,డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): సర్పంచ్ పదవిపై మోజు పెరిగింది. చార్టెడ్ అకౌంటెంట్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, హోంగార్డులు, తాజా మాజీల భార్యలు బరిలో నిలిచారు. నందివనపర్తిలో ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రవీందర్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బరిలో నిలిచారు. అలాగే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వెంకటేశ్వర్లు పోటీలో నిలిచారు. మాల్‌లో చార్టెడ్ అకౌంటెంట్ బి.అశోక్‌యాదవ్ బరిలో నిలిచారు. గడ్డమల్లాయగూడలో మాజీ సర్పంచ్ అచ్చన జంగయ్య భార్య మంగమ్మ పోటీలో నిలిచారు. ఇదే గ్రామంలో రెండోసారి సర్పంచ్‌గా పోటీ చేసిన సురేందర్‌రెడ్డి, నర్రె మల్లేశ్ ఓడిపోయారు. మల్లేశ్ గతంలో ఉత్తమ పంచాయతీ అవార్డును ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందుకున్నా ఆయన రెండోసారి సర్పంచ్‌గా గెలవలేదు. కేశంపేట మండలంలోని లింగంధన, పోమాల్‌పల్లిలో సర్పంచ్ పదవికి విద్యావంతులు పోటీలో నిలిచారు. లింగంధన పంచాయతీ ఎస్సీకి రిజర్వైంది. షాద్‌నగర్‌లో ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్న నాగిళ్ల వెంకటేష్ పోటీ చేస్తున్నాడు. నామినేషన్ వేసి గ్రామస్తుల మద్దతు కూడగట్టుకునే పనిలో ఉన్నాడు. పోమాల్‌పల్లి సర్పంచ్ జనరల్ మహిళకు కేటాయించారు. సర్పంచ్ పదవికి ఎమ్మెస్సీ కంప్యూటర్స్ చేసిన మంజుల నామినేషన్ వేశారు. తన భర్త అనుమగళ్ల రమేష్ ప్రోత్సాహంతో పోటీ చేస్తున్నట్లు ఆమె చెప్పారు.



గుర్తులు రాలేదు...
గుర్తుపట్టేలా ఊరేగింపులు

కేశంపేట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది. అభ్యర్థులకు ఇంకా గుర్తులు కేటాయించకున్నా తాము ప్రజల్లో ఉండాలన్న లక్ష్యంతో గ్రామాల్లో ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడూ బయటకు వెళ్లని మహిళా అభ్యర్థినులు ప్రజల్లో గుర్తింపు కోసం ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తరవాతే గుర్తుల కేటాయింపు ఉండనుంది. ఆ లోగా ఎలాగూ పోటీల్లో ఉంటామనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటి నుంచే ప్రచారం సాగిస్తున్నారు. డోర్ టు డోర్ వెళ్లి సర్పంచ్‌గా, వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్నట్టు వివరిస్తూ తనకు గుర్తు వచ్చిన తరువాత మరోసారి కలుస్తామని చెప్పి ఓటు అభ్యర్థిస్తున్నారు. తన పేరు పక్కన ఉండే గుర్తుకు ఓటేయాలని ఓటర్లను వేడుకుంటున్నారు. కాగా త్వరలోనే అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించనున్నారు.

సీఎం ఇలాఖాలో...
ఏకగ్రీవాల పర్వం

- కొడంగల్ నియోజకవర్గంలో ఇప్పటికే పలు పంచాయతీలు ఏకగ్రీవం
- కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులకు నాయకుల వెన్నుదన్ను
- నేడు ముగియనున్న ఉపసంహరణల గడువు
- మరిన్ని పంచాయతీలు యునానిమస్ అయ్యే అవకాశం



కాంగ్రెస్ నాయకులతో నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి(ఫైల్)

కొడంగల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో సర్పంచ్ పదవుల ఏకగ్రీవానికి నాయకులు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు. మొదటి విడత నామినేషన్లు గత శనివారమే ముగిశాయి. ఒకే నామినేషన్ దాఖలైన కొన్నిచోట్ల సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. వార్డు సభ్యులు సైతం యునానిమైజ్ అయ్యారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల మూడో తేదీ(నేటి) వరకు గడువుండటంతో ఏకగ్రీవాల కోసం నాయకులు రంగంలోకి దిగారు. కొన్ని గ్రామాలు, తండాల్లో ఆలయాల నిర్మాణం, గ్రామంలో చేపట్టాల్సిన పనులకు రూ.లక్షల్లో డబ్బు విరాళంగా ఇస్తామని ఒప్పందాలు చేసుకోవడం వంటి వాటితో ఏకగ్రీవాలకు పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు తమ పరిధి పంచాయతీల ఏకగ్రీవాలకు తండ్లాతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని 8 మండలాల్లో 15 సర్పంచ్‌లను అధికార పార్టీ మద్దతుదారులతో ఏకగ్రీవం చేసినట్టు తెలుస్తోంది. కొడంగల్ ఎమ్మెల్యే అయిన రేవంత్‌రెడ్డే సీఎంగా ఉండటంతో గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు వస్తాయని అంతా నమ్ముతున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఒకే ఊరిలో ఎక్కువ మంది నామినేషన్లు వేస్తే బరిలో ఒక్కరే ఉండేలా విత్‌డ్రాలకు నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

నియోజకవర్గంలో 15 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం

కొడంగల్ నియోజకవర్గంలో 15 మంది సర్పంచ్‌లు, ఆయా పంచాయతీల వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు. దౌల్తాబాద్ మండలంలో తిమ్మాయిపల్లి, బొంరాస్‌పేట్ మండలం సాలిండపూర్, మదన్‌పల్లి తండా, జానకంపల్లి, నాగిరెడ్డిపల్లి, కట్టుకాల్వ తండా, టేకులగడ్డ తండా పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అలాగే దుద్యాల్ మండలం సంగాయిపల్లి, నారాయణపేట్ జిల్లా మద్దూర్ మండలం పెదిరిపాడు తండా, అప్పిరెడ్డిపల్లి, దామ్లతండా, కొత్తపల్లి మండలం నందిగామ, గుండుమాల్ మండలం అప్పాయిపల్లితండా, పెద్ద తండా పంచాయతీలు సైతం ఇప్పటికే ఏకగ్రీవయ్యాయి. అంటే వీటిల్లో అన్ని పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలైంది. మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికైనట్టు అధికారులు సర్టిఫికెట్ అందజేస్తారు.

ఉప సంహరణరణలతో పెరగనున్న యునానిమస్ పంచాయతీలు

మొదటి విడత ఎన్నికల నామినేషన్ల విత్‌డ్రాకు డిసెంబరు మూడో తేదీ మధ్యాహ్నం వరకు గడువుండడంతో బుజ్జగింపులు, ప్రలోభాలు, మరే ఇతర కారణాలతో అభ్యర్థిత్వాల ఉప సంహరణకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సర్పంచ్ పార్టీ వారు ఎక్కువ మంది నామినేషన్‌లు వేయడంతో అందరితో మాట్లాడి ప్రజాభిమానం ఉన్న ఒకరికి ఎన్నికల్లో నిలపేలా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు లేని చోట్ల సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి కొడంగల్‌లోనే మకాం వేసి పార్టీ తనపున సర్పంచ్ పదవికి ఒక్కరే ఉండేలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ ముగింపు వరకు మరికొందరు విత్‌డ్రా చేసుకొంటే ఏకగ్రీవ పంచాయతీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

పంచాయతీ పదవులకు వందల్లో నామినేషన్లు...

దౌల్తాబాద్ మండలంలో 33 పంచాయతీలు ఉండగా 173 మంది సర్పంచ్, 290 వార్డులకు 593 మంది నామినేషన్‌న్లు వేశారని ఆర్వోలు తెలిపారు. బొంరాస్‌పేట్ మండలంలో 35 పంచాయతీలు ఉన్నాయి. 152 మంది సర్పంచ్ పదవులకు, 292 వార్డులకు 526 మంది నామాంకణ పత్రాలు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. కాగా లోతుకుంట తండాలో సర్పంచ్ పదవికి ముగ్గురు నామినేషన్ వేయగా వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలుస్తోంది.

మొండి బకాయిలకు మోక్షం

ఎన్నికల్లో పోటీకి పన్నులన్నీ చెల్లించాల్సిందే..
పంచాయతీల ఖజానాకు కొంత మేర డబ్బు జమ



కులకచర్ల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల పుణ్యామా అని పంచాయతీలకు ఆదాయం సమకూరుతోంది. పోటీ చేసే అభ్యర్థులు ఇంటి పన్ను చెల్లించాలనే నిబంధన ఉండటంతో పోటీ చేసే వారు తప్పక పన్ను బకాయిలు చెల్లింపు చేయాల్సిందే. లేదంటే వారి నామినేషన్‌ను సైతం తిరస్కరిస్తారు. పంచాయతీ కార్యదర్శి నుంచి నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. దీంతో సర్పంచ్, వార్డు పదవులకు పోటీ పడుతున్న వారు పన్ను బకాయిలు చెల్లిస్తున్నారు. పంచాయతీలకు ప్రభుత్వ నిధులు రాక ప్రజా పనులకు నిధుల్లేవు. కొందరు రెగ్యులర్‌గా పన్ను చెల్లిస్తుంటే మరి కొందరు ఇలాంటి సందర్భాల్లో మాత్రమే పన్ను చెల్లిస్తుంటారు. దీంతో పంచాయతీలకు మొండి బకాయిల సమస్య ఏర్పడింది. ఎన్నికల నేపథ్యంలో కార్యదర్శులు పన్నువసూళ్లు చేసి నో డ్యూ సర్టిఫికెట్లు ఇస్తున్నారు. మొత్తానికి పంచాయతీ ఖజానాకు ఎంతో కొంత డబ్బు సమకూరుతోంది.

ముగ్గురు సర్పంచ్ అభ్యర్థుల ఉపసంహరణ

తాండూరు రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం ఆయా పంచాయతీల్లో ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ మంగళవారం తెలిపారు. వీర్‌శెట్టిపల్లి కుర్వ రేణుక, చింతామణిపట్నం కుర్వ నవిత, ఐనెల్లిలో పెద్దింటి సుధీర్‌కుమార్ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు ఆయన చెప్పారు.

రెండు గ్రామాల సర్పంచ్
పదవులు ఏకగ్రీవం



జాను



పాత్లావత్ లక్ష్మి

కద్లాల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేఖ్యాతండా, గోవిందాయపల్లి తండా పంచాయతీ సర్పంచ్ పదవులు ఏకగ్రీమం అయ్యాయి. రెండు సర్పంచ్ పదవులకు ఒక్కో నామినేషనే దాఖలయ్యాయి. రెండు సర్పంచ్ పదవులు ఎస్టీ మహిళకు కేటాయించారు. రేఖ్యాతండా సర్పంచ్ అభ్యర్థిగా పాత్లావత్ లక్ష్మి, గోవిందాయపల్లి సర్పంచ్‌గా సబావట్ జాను నామినేషన్ వేశారు. మంగళవారం నామినేషన్ల దాఖలు గడువు ముగియడంతో రెండు పదవులు ఏకగ్రీవం అయ్యాయి. అలాగే రేఖ్యా తండా పంచాయతీలో 8వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత అధికారులు ప్రకటించాల్సి ఉంది.



బ్యాలెట్ బాక్సులు వచ్చేశాయ్

తొలి విడత 11వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు కొడంగల్ మండలానికి వచ్చేశాయి. మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీలలో మొత్తం 222 వార్డులు ఉండగా.. అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులు 249 మండలానికి రాగా వాటిని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భద్రపరిచారు.

- కొడంగల్ రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి)

ఉప సర్పంచ్ స్థాయి నుంచి
ఉప సభాపతి వరకు...

సర్పంచ్‌గా గెలిచి పరిగి పంచాయతీకి సేవలందించిన హరీశ్వర్‌రెడ్డి
ఐదు సార్లు ఎమ్మెల్యేగా రికార్డు విజయాలు



పరిగి,నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): పరిగి పంచాయతీ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన దివంగత కొప్పుల హరీశ్వర్‌రెడ్డి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 45ఏళ్ల ఆయన రాజకీయ జీవితం పంచాయతీ నుంచే ఎదిగింది. పరిగి పంచాయతీ వార్డు సభ్యుడిగా ఎన్నికైన ఆయన అంచలంచెలుగా ఎదిగి పరిగి నుంచి అసెంబ్లీకి ఐదు సార్లు ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్‌గానూ సేవలందించారు. 1947లో జన్మించిన హరీశ్వర్‌రెడ్డి 23ఏళ్లకే రాజకీయాల్లోకొచ్చారు. 1970లో పరిగి పంచాయతీ వార్డు సభ్యుడిగా గెల్చి ఉప సర్పంచ్ అయ్యారు. అప్పట్లో సిట్టింగ్ సర్పంచ్ సిద్ధాంతి పెద్దవెంకటాచారి మృతితో హరీశ్వర్‌రెడ్డి 1978లో ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు తీసుకున్నారు. 1981లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిచి సమితి ఉపాధ్యక్షుడయ్యారు. 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి 56ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. అంతలోనే టీడీపీలో చేరి 1985లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎమ్మెల్యే పదవికి పోటీ చేసి గెలిచారు. అదే సమయంలో టీటీడీ బోర్డు డైరెక్టర్‌గా సేవలందించారు. 1989లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారు. అనంతరం 1994, 1999, 2004, 2009 జరిగిన శాసనసభ ఎన్నికల్లో వరుసగా నాలుగుసార్లు పరిగి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1999 నుంచి 2004 వరకు రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్‌గా, అప్పటి ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. ఇన్ని పదవులు అధిష్ఠించిన హరీశ్వర్‌రెడ్డి రాజకీయ ప్రస్తానం పంచాయతీ వార్డు సభ్యుడి నుంచి మొదలవడం గమనార్హం.

వలస ఓట్ల వేట

- వలసపోయిన గ్రామస్తులను కలుస్తున్న అభ్యర్థులు
- ఒక్కో ఓటు ఏకం చేస్తూ గెలుపునకు బాటలు
- ఊరొచ్చి ఓటేయాలని వేడుకోళ్లు..

కొత్తూర్, డిసంబరు 2(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో సర్పంచ్, వార్డు పదవులకు పోటీపడుతున్న అభ్యర్థులు ఓట్ల వేటలో పడ్డారు. బతుకుదెరువు కోసం కుటుంబాలతో సహా హైదరాబాద్, సమీప పట్టణాలకు వలపోయిన ఓటర్ల వివరాలు కనుక్కొని ఎన్నికల నాటికి వారిని గ్రామానికి రప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూర్, ఫరూఖ్‌నగర్, నందిగామ మండలాలు హైదరాబాద్‌కు చేరువలో ఉండడంతో ఆయా గ్రామాల్లోని వారు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఓట్లు మాత్రం ఇంకా గ్రామల్లోనే ఉన్నాయి. ఇలా వేలాది మంది తమ పిల్లల చదువులు, ఉద్యోగరీత్యా, రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాలు నిర్వహించుకుంటూ రాజధానిలో స్థిరపడ్డారు. అక్కడ ఉంటున్న వారు ప్రతీ ఎన్నికల్లో సొంతూళ్లకొచ్చి ఓటు వేసి వెళ్తుంటారు. అలాగే కొత్తూర్ పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో గ్రామీణులు వేలల్లో పనిచేస్తున్నారు. వారంతా పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు సైతం వారి గ్రామాల ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారో లిస్టు తీసుకుంటూ ఫోన్లు చేస్తున్నారు. ఇలా వారి అడ్రెస్ తెలుసుకొని తెల్లవారుజామునే నగరానికి వెళ్లి వారిని కలిసి తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రానుపోనూ అయ్యే రవాణా ఖర్చులన్నీ తామే భర్తిస్తామని డబ్బు అందజేసి వస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఒక్కోఓటు ఎంతో అమూల్యమైంది. కాబట్టి పోటీచేస్తున్న వారు గ్రామంలోని ఓటర్లను ఓట్లు ఎలా అడుగుతున్నారో.. వలసపోయిన వారికి సైతం నిత్యం ఫోన్లు చేస్తూ.. వీలున్న సమయాల్లో నేరుగా కలుస్తూ ఓటు అభ్యర్థిస్తుండడం ఆసక్తిగా మారింది.

వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



పల్లకీ సేవలో భక్తులు

తలకొండపల్లి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాంపూర్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేవాలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్‌కుమార్ రెడ్డి, ఈవో స్నేహలతల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈనెల 6 వరకు కొనసాగే ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు మంగళవారం ధ్వజారోహణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాగా, నేడు(బుధవారం) నిర్వహించే స్వామి వారి కల్యాణానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాకి లక్ష్మయ్య, స్వామి గౌడ్, వెంకటయ్య, యాదయ్య, జంగయ్య, మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సైన్స్ సదస్సుకు
దాదాపూర్ ఉపాధ్యాయుడు



శాంతకుమార్

దోమ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సైన్స్ సదస్సుకు దోమ మండలం దాదాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు శాంతకుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 6 నుంచి 9 వరకు ఛండీగఢ్‌లో జరిగే ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. బోధన అనుభవం, వినూత్న బోధనా పద్ధతుల ఉపయోగించడం, ప్రయోగాల నిర్వహణ, పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలు, విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శనల్లో పాల్గొనడం లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక చేసినట్లు సమాచారం. అంతర్జాతీయ సైన్స్ సదస్సుకు రెండోసారి ఎంపిక కావడంతో ఉపాధ్యాయుడు శాంతకుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

అద్దె వాహనానికి కొటేషన్ల ఆహ్వానం

మేడ్చల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ సేవల నిర్వహణలో భాగంగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖకు అద్దె వాహనం కోసం అర్హత కలిగిన ట్రావెల్ ఏజెన్సీలు, వాహన యజమానుల నుంచి కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి యూస్రీరాణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వాహనానికి నెలకు రూ.33 వేల అద్దె ఉంటుందని, నెలకు 2,500 కిలోమీటర్ల చొప్పున ఏడాది పాటు ఉంటుందన్నారు. అర్హతతో పాటు వాహనం కండిషన్, డ్రైవర్‌కు టాక్సీ ప్లేట్ రిజిస్ట్రేషన్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, కాలుష్యం యంత్రణ, ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు, షరతులు పాటించాల్సి ఉంటుందన్నారు. వాహన యజమానులు తమ కొటేషన్లను మేడ్చల్ కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఈ నెల 5వ తేదీ వరకు అందజేయాలన్నారు.

శామీర్‌పేట పోలీస్ స్టేషన్
ఉత్తమ పీఎస్‌గా ఎంపికవడం గర్వకారణం



ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు

శామీర్‌పేట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ సేవల్లో రాష్ట్రంలో నంబర్ వన్‌గా, దేశంలో ఏడో ర్యాంక్ సాధించింది. దీంతో సంబంధిత కమిషనర్‌ను, స్టేషన్ సిబ్బందిని మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి అభినందించారు. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, ఎస్సైలను, సిబ్బందిని డీజీపీ ప్రశంసించారు. ఇది గర్వకారణమైన విషయం అన్నారు. అలాగే మేడ్చల్ జోన్ సైబరాబాద్ డీసీపీ కోటిరెడ్డి, మేడ్చల్ ఏడీసీపీ పురుషోత్తం, ఏసీపీ బాలగంగిరెడ్డి సైతం అభినందించారు. ఈ విషయాన్ని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ వెల్లడించారు. పోలీసుల సేవలు, రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను కేంద్ర హోం శాఖ పరిగణలోకి తీసుకుని శామీర్‌పేట స్టేషన్‌కు దేశంలో ఏడో ర్యాంక్, రాష్ట్రంలో ఒకటో ర్యాంక్ ఇచ్చిందన్నారు. పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బందిని వివిధ పార్టీల నాయకులు సన్మానించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లను జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రమేశ్, మన్నె భిక్షపతి, నోముల మధుసూదన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, హైమారెడ్డి, మహేందర్‌రెడ్డి, వైఎస్‌గౌడ్, ప్రవీణ్, రాకేష్, నరేష్, మధు, దర్శన్, కిశోర్‌యాదవ్, కృష్ణారెడ్డి, క్యాతం మధుకృష్ణలు సన్మానించారు. శామీర్‌పేట పోలీసులు ఉత్తమ సేవలను అలాగే కొనసాగించాలని జైపాల్‌రెడ్డి ఆకాంక్షించారు.



సన్మానిస్తున్న బీజేపీ నాయకురాలు హైమారెడ్డి

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో వజ్రేశ్‌యాదవ్

మేడ్చల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తెలిపారు. ఆమె మంగళవారం పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీనాక్షీ నటరాజ్, పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబులకు వజ్రేశ్‌యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా మర్రిచెన్నారెడ్డి వర్ధంతి



చెన్నారెడ్డికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, నాయకులు

వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా వికారాబాద్‌లో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద ఉన్న విగ్రహం వద్దకు, అదేవిధంగా ఎస్‌ఏపీ కళాశాల ఆవరణలోని విగ్రహం వద పూలమాలలర్పించారు. ఎస్‌ఏపీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మందారిక, విగ్రహావిష్కరణ కమిటీ కన్వీనర్ కె.అనంత రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ కమాల్ రెడ్డి, వికాస మండలి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భద్రత కట్టుదిట్టం

● నామినేషన్ పరిశీలన కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు ● వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా



మోమిన్‌పేట్‌లో ఎన్నికల నామినేషన్ కేంద్రంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ, సీఐ, ఎస్సైలు

మోమిన్‌పేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ పరిశీలన కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నామినేషన్ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నామినేషన్ పరిశీలన కేంద్రానికి వంద మీటర్ల దూరంలో ఉండాలని, ఎవరూ కేంద్రంలోకి రాకూడదన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సృజన సాహిత్య, ఎన్నికల అధికారి మల్లేశం, సీఐ వెంకట్, ఎస్సై అరవింద్, ఏఎస్సై శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

క్లస్టర్లకు ఎన్నికల సామగ్రి పంపిణీ

పరిగి: గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు సంబంధించి ఎన్నికల సామగ్రిని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. మండలంలో 11క్లస్టర్లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో హరిప్రియ తెలిపారు. నామినేషన్ల స్వీకరించే రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. బుధవారం నుంచి నామినేషన్లు ప్రారంభం అవుతుందని తెలిపారు.

కులకచర్ల: పంచాయతీ ఎన్నికల నామినేషన్లను బుధవారం నుంచి స్వీకరించనున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్వోలకు ఎన్నికల సామగ్రిని అందించారు. మండలంలో 33 పంచాయతీల్లో సర్పంచ్‌లు, 280 వార్డులకు నామినేషన్‌లను స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్‌ల స్వీకరణకు 8 క్లస్టర్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పలువురి బైండోవర్

దౌల్తాబాద్: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలువురిని ముందస్తు బైండోవర్ చేశారు. దౌల్తాబాద్ మండల మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మాజీ సర్పంచ్‌లు అశోక్, సలీంపూర్ గ్రామానికి చెందిన బాల్‌రాజ్‌ను దౌల్తాబాద్ తహసీల్దార్ గాయత్రి ముందు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

బషీరాబాద్: ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ అధికార, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని బషీరాబాద్ ఎంపీడీవో సంపత్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల దృష్ట్యా పోలింగ్ రోజు చేయాల్సిన పనులు, ఓటర్లకు కల్పించే వసతులు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.

ఏకగ్రీవాల జోరు

ధారూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అవుసుపల్లి, పులిచింతల మడుగుతండా, నాగ్‌సాన్‌పల్లి పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఈ పంచాయతీలకు ఒక్కొక్క నామినేషనే దాఖలయ్యాయి. అయితే ఏకగ్రీవ పంచాయతీలను అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అవుసుపల్లిలో మహేశ్‌యాదవ్, పులిచింతలమడుగు తండాలో బాలు నాయక్, నాగ్‌సాన్‌పల్లిలో పాశం సత్యనారాయణలు సర్పంచులు ఏకగ్రీవమయ్యారు. కాగా నామినేషన్ల పర్వం మంగళవారం ముగిసింది.

మోమిన్‌పేట్: మండలంలోని చీమలదరి సర్పంచ్ అభ్యర్థి ఎల్లకొండ కల్పనా హరీశ్‌కుమార్‌రెడ్డి దాదాపు ఏకగ్రీవమైనట్లు సమాచారం. మంగళవారం సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఎవరు అభ్యర్థిని బరిలో పెట్టకపోవడంతో అధికారులు లాంఛనంగా అభ్యర్థి ఎల్లకొండ కల్పనా హరీశ్‌కుమార్‌రెడ్డిని ప్రకటించారు. గతంలో హరీశ్‌కుమార్‌రెడ్డి సర్పంచ్‌కు పోటీ చేసి ఓటమి చెందారు. ఇప్పుడు భార్య కల్పనారెడ్డి సర్పంచ్ కావడంతో సర్పంచ్ కల నెరవేరిందిఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు, గ్రామస్థులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

క్రైం కార్నర్

లైన్‌మన్‌కు ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష

వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ లైన్‌మెన్ నిర్లక్ష్యంగా కారణంగా యువకుడు మృతి చెందిన కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి తీర్పు వెలువర్చారని వికారాబాద్ ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. 2020లో వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో లైన్‌మన్ అబ్దుల్ జలీల్ ఎల్‌సీ తీసుకోకుండా నిర్లక్ష్యంగా కుషారెడ్డిని విద్యుత్ పోల్ పైకి ఎక్కించడంతో అతడు కరెంట్ షాక్‌కు గురై మృతిచెందాడు. ఈ ఘటనపై కేసు నమోదుచేయగా వాదోపవాదాలు విన్న అనంతరం కోర్టు నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.25వేల జరిమానా విధించినట్లు తెలిపారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా ఒక సంవత్సరం శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. కేసులో నిందితుడికి శిక్షపడేలా కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.సుధాకర్‌రెడ్డి, అప్పటి ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్‌రావు, రాజశేఖర్, ప్రస్తుత సీఐ భీమ్‌కుమార్, ఎస్ఐ శ్రీనివాస్, సత్యనారాయణ, సీడీవో నరేందర్, ఏఎస్ఐ చంద్రశేఖర్‌లను ఎస్పీ అభినందించారు.

కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి

● ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ పి.మహేందర్‌రెడ్డి అన్నారు. తాండూరు మండలం అంతారం గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా మంగళవారం నూతనంగా ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. ఈనెల 4వ తేదీన తాండూరు పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో పడిపూజ నిర్వహిస్తున్నామని ఆ పూజకు భక్తులంతా పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పురుషోత్తంరావు, వడ్డె శ్రీనివాస్, శాంత్ కుమార్, రవీందర్, కోస్గి ఆశన్న పాల్గొన్నారు.

యాలాల: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని కచ్చితంగా గెలిపించుకుంటామని బీజేపీ సీనియర్ నాయకులు మల్గేరి నర్సింహులు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఓటీషాపు వద్ద వచ్చిన కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డితో బీజేపీ నాయకులు మల్గేరి నర్సింహులు మాట్లాడారు. యాలాలలో గత కొన్ని ఏళ్లుగా ఒకే కుటుంబానికి చెందిన గ్రామస్తులు ఓట్లు వేస్తున్నారని, ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో ఇతర కుటుంబం నుంచి వచ్చిన నాయకుడికి ఓటు వేయాలని నర్సింహులు అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి మాటలను ఏకీభవించారు.

మాకు మీరు.. మీకు మేము!

(ఏడో పేజీ తరువాయి)

రహస్య ఒప్పందాలు కొనసాగుతున్నాయి. రిజర్వేషన్ల కారణంగా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం దక్కని వారు ఎంపీటీసీల్లో పోటీ చేసేందుకు ఈ ప్రతిపాదనలకు సై అంటున్నారు. ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు, నలుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్న గ్రామాల్లో కూడా అంతర్గత చర్చలు కొనసాగుతుండడం గమనార్హం. కొన్నిచోట్ల పెద్ద మొత్తంలో డబ్బులు కూడా ముట్టజెబుతున్నట్లు తెలుస్తోంది.

పార్టీలకతీతంగా....

రిజర్వేషన్లు కలిసిరాని గ్రామాల్లోనే కాకుండా పార్టీలు అంతంత మాత్రంగా ఉన్న గ్రామాల్లో కూడా నాయకులు ఒకరికొకరు సహకరించుకోవాలని ఒప్పందాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రధాన పార్టీల్లో బలంగా ఉండే పార్టీలకు ఇతర పార్టీల నాయకులు మద్దతు ఇచ్చే విధంగా తెరవెనక పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఒకే పార్టీలో గ్రూపులు ఉన్న చోట్ల ఓ నాయకుడు సర్పంచ్‌గా ఎన్నికల బరిలోకి దిగితే, అదే పార్టీకి చెందిన మరో నాయకుడిని ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కలిసి ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఈఎన్నికల్లో తనకు మద్దతిస్తే.. వచ్చే ఎన్నికల్లో మీకు పార్టీలకతీతంగా మద్దతిస్తానంటూ ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే, తమ రాజకీయ లబ్ధి కోసం పార్టీలకతీతంగా ఏకమవుతుండడం గమనార్హం. పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులకు అతీతంగా కొనసాగుతుండడంతో ఎవరు గెలిచినా ప్రజల్లో వారి పలుకుబడితోనేనని భావించనున్ననేపథ్యంలో ఈ రహస్య ఒప్పందాలు చోటుచేసుకుంటున్నాయి.

ఒక్కటవుతున్న ప్రత్యర్థులు!

రాజకీయ విబేధాలతో ఇంతకాలం నువ్వా.. నేనా..? అనుకున్న ప్రత్యర్థులు ఈ ఎన్నికల్లో ఒక్కటయ్యే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. తమ రాజకీయ భవిష్యత్తు కోసం ఒకరికొకరు మద్దతిచ్చే విధంగా ప్రతిపాదనలు చేసుకుంటున్నారు. మర్పల్లి మండలంలో ఓ పంచాయతీలో రిజర్వేషన్లు కలిసి వచ్చి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి.. రిజర్వేషన్ కలిసిరాని రాజకీయ ప్రత్యర్థి మద్దతు తీసుకునేందుకు రాజకీయ విబేధాలను పక్కన బెట్టి ఏకమయ్యారు. పంచాయతీ ఎన్నికల్లో నీకు మద్దతిస్తా.. వచ్చే ఎంపీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్ కలిసి వస్తే నాకు మద్దతివ్వాలంటూ రహస్య ఒప్పందానికి రావడం విశేషం. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెర ముందు జరిగే పరిణామాల కంటే తెరవెనక జరుగుతున్న రాజకీయాలను పసిగడితేనే రాణించగలుగుతామని, లేకపోతే ఇక అంతేనని చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



మంబాపూర్‌లో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

పెద్దేముల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మంబాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ అభ్యర్థి సాయిని మహాదేవి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రవణ్‌కుమార్, నారాయణ, శ్రీనివాస్, వెంకటయ్య, వెంకటయ్య, మైనార్టీ నాయకులు ముజీబ్, ఇబ్రహీం, హెచ్.అనంతయ్య, సుందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

యాలాల: మండలంలోని రాస్నం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ జనార్దన్‌రెడ్డి తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల మల్లారెడ్డి, చౌదరి మల్లారెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



యాలాల: ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జనార్దన్‌రెడ్డి

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్



ఆడిట్ నిర్వహిస్తున్న అధికారులు

తాండూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తాండూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగళవారం 2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించి అకాడమిక్ ఆడిట్ జరిగింది. కళాశాల విద్యా శాఖ ఉత్తర్వుల మేరకు చేవెళ్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచన లతా, డాక్టర్ కె. సూర్య నారాయణ, అసోసియేషన్ ప్రొఫెసర్‌లు సందర్శించి విద్య ప్రమాణాలకు సంబంధించిన ప్రతి రికార్డును పరిశీలించారు. ఓ నివేదికను తయారు చేసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసంతకుమారి లెక్చరర్‌ల కృషిని అభినందించారు. కళాశాల నిర్వాహణలో బోధన, బోధనేతర పని తీరును ఆడిట్ కమిటీ ప్రశంసించింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్, కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ మహేందర్‌రెడ్డి, కిషన్, తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలి



వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ శంకర్‌రాథోడ్

బొంరాస్‌పేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వరి ధాన్యం మద్దతు కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ కొడంగల్ సహాయ సంచాలకులు శంకర్‌రాథోడ్ అన్నారు. ఏర్పుమళ్లలో ఐకేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శైలజ, కేంద్రం నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల భద్రతకే మొదటి ప్రాధాన్యం

(ఏడో పేజీ తరువాయి)

అన్ని కోణాల్లో కాపాడాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యాలదేనని హెచ్చరించారు.

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

పిల్లలు గ్రౌండ్స్‌లో ఆడుకోవాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. పిల్లలకు సంబంధించిన చట్టాల పట్ల పాఠశాలలోని సిబ్బంది అందరికీ అవగాహన కల్పించడంతో పాటు ఆ చట్టాలను అమలు పరచాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసుకుని ప్రతీ నెల సమావేశమై సమస్యలను చర్చించి వాటిని అధిగమించేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు.. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల యాజమాన్యాలు తెలిపిన సమస్యలను తాము పరిశీలిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

హోరెత్తిన నామినేషన్లు!

(ఏడో పేజీ తరువాయి)

వచ్చిన అభ్యర్థులకు మొదట టోకెన్లు జారీ చేసి క్రమపద్ధతిలో వారి నుంచి నామినేషన్లు స్వీకరించారు. సర్పంచ్ పదవులకు 1,200 వరకు, 1,520 వార్డు పదవులకు మూడు వేల వరకు నామినేషన్లు నామినేషన్లు దాఖలైనట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి గడిచినా అధికారులు నామినేషన్ల లెక్క తేల్చలేదు. వచ్చిన నామినేషన్లను బుధవారం పరిశీలించి అర్హత కలిగిన నామినేషన్ల వివరాలను రిటర్నింగ్ అధికారులు ప్రకటించనున్నారు.

ఏకగ్రీవమైన ఎనిమిది పంచాయతీలు

నామినేషన్ల స్వీకరణ పర్వం ముగిసే వరకు ఎనిమిది పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి ధారూరు మండలంలో నాగసాన్‌పల్లి, అవుసుపల్లి, పులిచింతలమడుగు తండా, కోట్‌పల్లి మండలంలో బుగ్గాపురం, అన్నాసాగర్, లింగంపల్లి పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మోమిన్‌పేట మండలంలో చీమల్‌దరి, మర్పల్లి మండలంలో పిల్లిగుండ్ల పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు, దేవాలయాల నిర్మాణాలపై హామీ ఇచ్చిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఆ గ్రామాల ప్రజలు ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. తొలి విడతలో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియక ముందు వరకు 18 పంచాయతీలు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే. నామినేషన్ల ఉప సంహరణ గడువు వరకు మరికొన్ని పంచాయతీలు ఏకగ్రీవమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

శామీర్‌పేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తు రోడ్డు ప్రమాదాలను నివారించాలని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శామీర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో హెచ్‌ఎం వేణు ట్రాఫిక్ అవేర్‌నెస్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య, ఎస్ఐ నవీన్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి తుది విడత

(ఏడో పేజీ తరువాయి)

వాటిని 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు పరిష్కరించనున్నారు. 9వ తేదీ, మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు విధించారు. ఆ తరువాత ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా రూపొందించి గుర్తులతో పాటు రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. 17వ తేదీ, బుధవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తొలి విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. ఓట్ల లెక్కింపు పూర్తి కాగానే ఫలితాలు ప్రకటిస్తారు. అదేరోజు ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహిస్తారు.

5 మండలాల్లో ఎన్నికలు

తుది విడతలో పరిగి నియోజకవర్గం పరిధిలోని అయిదు మండలాల పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. పరిగి, పూడూరు, కులకచర్ల, చౌడాపూర్, దోమ మండలాల్లో 157 పంచాయతీల్లో సర్పంచులు, 1,340 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహిస్తారు. పరిగి మండలంలో 32 పంచాయతీల్లో సర్పంచులు, 268 వార్డు పదవులు, పూడూరు మండలంలో 32 పంచాయతీల్లో సర్పంచులకు, 282 వార్డు పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. కులకచర్ల మండలంలో 33 పంచాయతీల్లో సర్పంచులకు, 280 వార్డు పదవులకు, చౌడాపూర్ మండలంలో 24 పంచాయతీల్లో సర్పంచులకు, 202 వార్డు పదవులకు, దోమ మండలంలో 36 పంచాయతీల్లో సర్పంచులకు, 308 వార్డు పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

3వ విడతలో ఓటర్లు ఇలా..

తుది విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో మొత్తం 182460 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ ఓటర్లలో 91,090 మంది పురుషులు, 91,363 మంది మహిళలు, ఏడుగురు ఇతర ఓటర్లు తమ ఓటు హక్కు ఉపయోగించుకోనున్నారు. పరిగి మండలంలో 31,139 మంది ఓటర్లు ఉండగా, వారిలో 15,448 మంది పురుషులు, 15,650 మంది మహిళలు, ఒకరు ఇతర ఓటర్లు ఉన్నారు. పూడూరు మండలంలో 43,593 మంది ఓటర్లు ఉండగా, వారిలో 21,738 మంది పురుషులు, 21,855 మంది మహిళలు ఉన్నారు. కులకచర్ల మండలంలో 38,387 మంది ఓటర్లు ఉండగా, వారిలో 19,066 మంది పురుషులు, 19,316, ఇతర ఓటర్లు ఐదుగురు ఉన్నారు. చౌడాపూర్ మండలంలో 25,156 మంది ఓటర్లు ఉండగా, 12,742 మంది పురుషులు, 12,413, ఒకరు ఇతర ఓటర్లు ఉన్నారు. దోమ మండలంలో 44,185 మంది ఓటర్లు ఉండగా, 22,056 మంది పురుషులు, 22,129 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

దౌర్జన్యాల చరిత్ర రోహిత్‌రెడ్డిదే

తాండూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): దౌర్జన్యాల చరిత్ర మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిదేనని డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్‌గౌడ్ విమర్శించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మురళీగౌడ్ ఇంటిపై రౌడీలతో దాడులు చేయించారని అన్నారు. తప్పుడు కేసులు పెట్టించడం, రౌడీలను వెనుకేసుకొని తిరగడం ఆయనకే చెందుతుందన్నారు. దేశం విడిచి విదేశాల్లో తిరుగుతున్న రోహిత్‌రెడ్డికి తాండూరు రెండేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో తెలియదని అన్నారు. సర్పంచ్ అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు ఎవరూ దొరకలేదని ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండని కారణంగా రోహిత్‌రెడ్డిపై ప్రజల్లో కార్యకర్తల్లో విశ్వాసం పోయిందని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి మాట్లాడుతూ మనోహర్‌రెడ్డి 40ఏళ్ల క్రితమే తాండూరులోనే వ్యాపారం ఉందని అప్పట్లోనే తాండూరులో ఇళ్లు నిర్మించుకున్నారని అన్నారు. అన్ని గ్రామాలపై ఆయనకు అవగాహన ఉందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, పట్లోళ్ల నర్సిములు, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

మోమిన్‌పేట్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు పెద్దఎత్తున తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. అయ్యప్పస్వాముల పూజలతో అయ్యప్ప నామస్మరణ మారుమోగింది. పూజల అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి

దోమ, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఎంఈవో వెంకట్ అన్నారు. పలుగుతండా తదితర పాఠశాలలను మంగళవారం సందర్శించారు. యండీయం, ఎఫ్‌ఆర్ఎస్, మెనూ, వంట పరికరాలు, టీఎల్ఎంతో విద్యాబోధన తదితర అంశాలపై పరిశీలించారు.

ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ల కబ్జా

శామీర్‌పేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ల కబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. తూంకుంట మున్సిపల్ పరిధిలోని బిట్స్ కాలనీలో ప్రభుత్వం గతంలో 80గజాల ప్రభుత్వ స్థలాలను అర్హులైన పేదలకు కేటాయించి పట్టా సర్టిఫికెట్లను ఇచ్చింది. కాగా కొందరు అక్రమార్కులు ముఠాగా ఏర్పడి నకిలీ సర్టిఫికెట్లను సృష్టించి అధికారుల సంతకాలను ఫోర్జరీచేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బాలకృష్ణ, సుందరమ్మ తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవాలి

మేడ్చల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ ఎంపీపీ, జెడ్పీ స్కూళ్లలో 3వ తరగతి నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కొత్తపథకం, 9, 10వ తరగతి విద్యార్థులకు రాజీవ్ విద్యాదీవెన పథకంకింద ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి, సంక్షేమ శాఖ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. స్కాలర్‌షిప్‌నకు సంబంధిత ప్రభుత్వ పాఠశాల ద్వారా ఆన్‌లైన్‌లో జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వీరశైవ సమాజం పట్టణ మాజీ అధ్యక్షుడి మృతి



శ్రీనాథం(ఫైల్)

వికారాబాద్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ వ్యాపారవేత్త, వీరశైవ సమాజం వికారాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు పత్తి శ్రీనాథం(78) మంగళవారం మృతి చెందారు. వీరశైవ సమాజం అధ్యక్షుడిగా ఆయన సమాజాభివృద్ధికి విశిష్టమైన సేవలు అందించారు. కొంత కాలంగా వయోధిక సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల వికారాబాద్ వీరశైవ సమాజం అధ్యక్షుడు అప్ప విజయకుమార్, కార్యవర్గ బాధ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. పత్తి శ్రీనాథం అంత్యక్రియలు బుధవారం ఉదయం 11గంటలకు వికారాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా మధు, సాయిబాబా

పరిగి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పరిగి మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా మధుసూధన్‌రావు, ప్రధానకార్యదర్శిగా కె.సాయిబాబాలను నియమించినట్లు తపస్ జిల్లా ఎన్నికల అధికారి చంద్రమౌళి తెలిపారు. ఈ మేరకు వారికి మంగళవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు జి.బుచ్చిలింగం, తపస్ జిల్లా బాధ్యులు లక్ష్మణ్, నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్యారమ్ పోటీలు



క్యారమ్ పోటీలను ప్రారంభిస్తున్న రామారావు

కీసర రూరల్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్ జిల్లా నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ మాజీ అధ్యక్షుడు బానయ్య గారి స్మారకార్థం రాష్ట్ర స్థాయి క్యారమ్ బోర్డ్ క్రీడా పోటీలను మంగళవారం నాగారంలో నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు లాంఛనంగా ప్రారంభించారు. పోటీల నిర్వహణకు కావాల్సిన ఆట వస్తువులను, ఇతర ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్‌యాదవ్ తన స్వంత నిధులతో సమకూర్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణస్వామి, ఆర్గనైజర్స్ శేషసాయి, శాస్త్రి పాల్గొన్నారు.

హెచ్‌ఎంలను ఎన్నికల విధుల్లోకి తీసుకోవాలి

పరిగి, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధుల్లో స్కూల్ అసిస్టెంట్ల కంటే, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలనే తీసుకోవాలని ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో మంగళవారం హెచ్‌ఎంల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ ఉస్మాన్‌అలీ, రామాంజనేయులు, మొగులయ్య, జయరాం, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ దశరథ బదిలీ

శామీర్‌పేట, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న దశరథ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో మూడుచింతలపల్లి మున్సిపల్ యువ నాయకుడు, సోషల్‌వర్కర్ క్యాతం మధుకృష్ణ ఎస్ఐని కలిసి సన్మానించి వీడ్కోలు పలికారు. ఎస్ఐ దశరథ ప్రజలకు ఉత్తమ సేవలందించారని అభినందించారు.